నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 31 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 31, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES

# ప్రచార హోరు..చేరికల జోరు

- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి దూకుడు
- ఇంటింటా ముమ్మర ప్రచారం
- పెద్దసంఖ్యలో పార్టీలోకి వలసలు
- గులాబీ పార్టీలో జోష్
- తాజాగా కాంగ్రెస్ నేతల చేరిక

.. 12లో



పెద్దపల్లి: బంధంపల్లికి చెందిన దామోదర సదయ్యకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

## మంథనిలో 4 గంటల వరకే పోలింగ్

- ఉత్తర్వులు జారీ చేసిన సీఈసీ

.. 2లో




ఆదిలాబాద్‌లో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్' పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, చిత్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత



ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ప్యారాచూట్ నేతలకు టికెట్ల కేటాయింపుపై అసంతృప్తిజ్వాల
- ఆదిలాబాద్‌లో ఆర్ఎస్ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వడంపై తీవ్ర నిరసన
- సభ ఏర్పాటు చేసి వేలాది మంది నాయకుల ఆగ్రహం
- టికెట్లు అమ్ముకున్నారంటూ అధిష్టానంపై ఆరోపణలు
- తాను చనిపోతే ఆర్ఎస్ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని సూటి ప్రశ్న
- అవసరమైతే రెబల్ అభ్యర్థిని బరిలోకి దింపుతామని స్పష్టీకరణ
- బోథ్ సీటు ఖరారుపై ఇచ్చోడలో వేలాది మందితో ర్యాలీ
- ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరిక

# సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్

## హస్తం పార్టీని కాపాడాలంటూ శ్రేణుల ఆందోళన బాట

.. 2లో

కాంగ్రెస్‌లో టికెట్ల కల్లోలం రేగుతున్నది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోసిన వారిని కాదని, ప్యారాచూట్ నాయకులకు ఇవ్వడంపై అగ్గి రాజుకున్నది. ఆదిలాబాద్‌లో ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి సీటు కేటాయించడంపై అట్టుడుకుతున్నది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఏకంగా సోమవారం ఆ జిల్లాకేంద్రంలో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్ఎస్ఎస్' పేరిట సమావేశం నిర్వహించి, అధిష్టానం తీరుపై నిప్పులు చెరిగారు. తాను చనిపోతే ఆర్ఎస్ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇచ్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్ జోడో యాత్రలో ప్యారాచూట్ నాయకులకు టికెట్ ఇచ్చేది లేదన్న రాహుల్‌గాంధీ, ఇప్పుడెలా కేటాయించారంటూ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధిష్టానం, రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకుంటే శ్రీనివాస్‌రెడ్డి కొన్నారంటూ తీవ్రంగా ఆరోపించారు. అలాంటి వ్యక్తి కోసం పని చేసే ప్రసక్తే లేదని, ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని తేల్చిచెప్పారు. అధిష్టానం నుంచి అనుకూలమైన నిర్ణయం రాకపోతే మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అల్లుడు సంజీవరెడ్డిని రెబల్‌గా బరిలోకి దింపుతామని స్పష్టం చేశారు. కాగా, బోథ్‌లో కూడా సీనియర్లను కాదని వన్నెల అశోక్‌కు టికెట్ ఇవ్వడంపై ఇచ్చోడలో భారీ ర్యాలీ తీసి నిరసన తెలిపారు. - ఆదిలాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)



యైటింక్లయిన్‌కాలనీ: మాట్లాడుతున్న రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్, చిత్రంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావు

# అండగా నిలుస్తా.. కన్నీళ్లు తుడుస్తా

- సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఐటీ మిహాయింపునకు చేస్తా
- ప్రైవేటీకరణ పాపం ఆ రెండు పార్టీలదే
- వారసత్వ ఉద్యోగాలను పొగొట్టింది కాంగ్రెస్సే
- వాళ్లను నమ్మితే అధోగతే
- కారుకు ఓటేస్తే సింగరేణికి ఉజ్వల భవిష్యత్
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- ఆర్జీ-2, పాలకుర్తిలో ముమ్మర ప్రచారం

.. 12లో

# గోస తీర్చిన లింక్ కెనాల్



## వరద కాలువ నుంచి కాకతీయ కాలువకు కాళేశ్వర జలాలు

- ఫ్లడ్ కెనాల్ నుంచి ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్‌కు అనుసంధాన కాలువ
- ₹30 కోట్లతో మూడు కిలోమీటర్ల మేర నిర్మాణం
- ఐదు నెలల క్రితమే పనులు పూర్తి.. నీటి విడుదల సక్సెస్
- శ్రీరాంసాగర్‌లో నీటి లభ్యత లేకున్నా మూడు జిల్లాల్లో కాలువల చివరి ఆయకట్టుకు సాగునీరు
- డీ-70 నుంచి డీ-94 డిస్ట్రిబ్యూటరీ పరిధిలో రైతులకు మేలు
- చొప్పదండి, ధర్మపురి, కరీంనగర్, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాలకు అదనపు ప్రయోజనం
- ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే 1,82,699 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు అవకాశం
- చివరి ఆయకట్టు రైతుల్లో హర్షాతిరేకాలు

.. 6లో

రాష్ట్ర సర్కారు భగీరథ ప్రయత్నం ఫలించింది. సాగు నీటి సంకల్పం సిద్ధించింది. ఒకప్పుడు ఎస్సారెస్పీ నిండితేనే నీళ్లు.. లేదంటే సాగునీటికే కాదు, తాగు నీటికి సైతం అల్లాడిపోయిన దుస్థితి. కానీ, స్వరాష్ట్రంలో ఆయకట్టు రైతులు, ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. బృహత్తర కాళేశ్వర జలధార నలుదిశలా పారుతున్నది. ఓ వైపు రాష్ట్ర సర్కారు ఎస్సారెస్పీ పునర్జీవ పథకంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు జీవం పోయగా, మరోవైపు వరద కాలువ నుంచి కాకతీయ కాలువకు మూడు కిలోమీటర్ల లింక్ కెనాల్ తవ్వి అనుసంధానించింది. ఇటీవలే పనులు పూర్తయి నీటిని సక్సెస్‌ఫుల్‌గా వదలగా, చివరి ఆయకట్టు భూములకు సాగునీరందుతున్నది. ఎస్సారెస్పీలో నీటి లభ్యత లేకున్నా.. మూడు జిల్లాల్లో చివరి ఆయకట్టు వరకూ కాళేశ్వర జలాలను తరలించే అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా డీ-70 నుంచి డీ-94 డిస్ట్రిబ్యూటరీ పరిధిలోని చొప్పదండి, ధర్మపురి, కరీంనగర్, పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని పంటలకు పుష్కలంగా నీరందనున్నది. ఒక్క పెద్దపల్లి జిల్లాలోనే డీ-83, 86 కెనాళ్ల పరిధిలోనే 1,82,699 ఎకరాల అయకట్టు స్థిరీకరణ కానుండగా, రైతుల్లో హర్షం వ్యక్తమవుతున్నది.

- జగిత్యాల/ పెద్దపల్లి అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)